17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 19 డిసెంబర్ 2023
పేజీలు : 13

# సీఎంను కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ...



సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి సోమవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాభినందనలు తెలియజేశారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై చర్చించినట్లు తెలిపారు.



సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పి

## శ్రీరామ కాలనీలో

# డ్రైనేజీ సమస్య తీరునా

- నెలల తరబడి రోడ్డుపై పారుతున్న మురుగు
- దుర్గంధంతో రోగాల బారిన పడుతున్న ప్రజలు
- కనీస చలనం లేకుండా వ్యవహరిస్తున్న కమిషనర్, కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్18):విశ్వ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న, నగర శివారు ప్రాంతాలు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు. అందుకు నిదర్శనంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ అని చెప్పొచ్చు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 19వ వార్డులో కొన్ని నెలల తరబడి ప్రధాన రహదారిపై మురుగునీరు పొంగి పారుతుంది. మిగతా 2లో

# విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్ష



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): నియోజకరవ్గంలో విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు అధికారులు పూర్తిస్థాయిలో కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని కొందుర్గు, కేశంపేట, చౌదరిగూడ మండలాల విద్యాధికారులు, మండల పరిషత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో సమయానికి ఉపాధ్యాయులు పాఠశాలలకు వచ్చేలా చూడాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. పోటీ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేస్తూనే సమాజంలో ఎలా మెలగాన్న విషయాలను బోధించాలన్నారు. చదువుతోపాటు ఆటపాటల్లో రాణించేలా కృషి చేయాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని పెద్దపట్ల మర్యాదను చిన్నతనం నుంచే విద్యార్థులకు బోధించాలన్నారు. అప్పుడే సమాజంలో ఉత్తమమైనవారు తయారవుతారన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సిద్ధం చేయాలని, ఆ బాధ్యతను నియోజకవర్గంలోని ప్రతి ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. షాద్‌నగర్ ఆర్డీఓ వెంకటమాధవరావు, ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ పార్థసారథి, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలం కబ్జా..?

## టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం..



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ స్థలాలు కబ్జా అవుతున్నప్పటికి టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం పాటిస్తున్నారు. టిపిఓ డిపార్ట్‌మెంట్‌లో ఇద్దరు కింది స్థాయి అధికారులు భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నట్లు వారిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ పరిధిలో ఎక్కడ భవన నిర్మాణాలు ప్రారంబించినా అక్కడికి వాలిపోయి ప్రతి ఒక్కరి నిర్మాణ దారుల వద్ద ఆ ఇద్దరు సిబ్బంది వసూళ్లు చేస్తారని పట్టణ ప్రజలు బహీరంగంగా చర్చించుకుంటున్నారు. తాజాగా టౌన్ ప్లానింగ్ అధికారుల నిజ స్వరూపం మరోసారి బయటపడింది.. మిగతా 3లో

# ఘనంగా అయ్యప్ప స్వామి 22వ మహాపడి పూజ

- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన అయ్యప్ప దేవాలయం
- పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్, పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు





కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః కుల్కచర్ల మండల కేంద్రంఅయ్యప్పనామస్మరణతో మార్మోగింది. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోఅయ్యప్పకొండపై ఉన్నఅయ్యప్పస్వామి దేవాలయం వద్దఅయ్యప్పసేవా సమితి అధ్యక్షుడు పట్లోల్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఅయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.అయ్యప్పపడిపూజ మహోత్సవాన్ని పాలమూరు ఈశ్వర్ గురుస్వామి, అంగడి ఈశ్వరయ్య, సుంకరి సతీష్ కుమార్ గురుస్వాములు ముందుండి జరిపించారు. ఉదయం గణపతి హోమం,నవగ్రహ పూజలు నిర్వహించారు. అనంతరంఅయ్యప్పస్వామి విగ్రహానికి పంచామృతంతో అభిషేకం చేశారు.

అనంతరం జరిగిన మెట్ల పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. పూజా కార్యక్రమంలో అయ్యప్పగీతాలతో కుల్కచర్ల మారుమోగింది. ఈ పడిపూజ కుఅయ్య ప్పస్వామి భక్తులు కుటుంబ సమేతంగా తరలి వచ్చారు. ఈ పూజ కార్యక్రమానికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కొడంగల్ అసెంబ్లీ ఇంఛార్జి తిరుపతి రెడ్డి పాల్గొనీ దర్శించు కున్నారు. మిగతా 3లో

# వందశాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి

-ఆస్తి పన్నుపై స్పెషల్ డ్రైవ్ -బకాయిదారులకు జీహెచ్ఎంసీ రెడ్ నోటీసులు

-మూడు నెలల్లో రూ. 5.47 కోట్లు రాబట్టడమే లక్ష్యం..సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 18):రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను వందశాతం వసూలు చేయాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం సర్కిల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆస్తిపన్ను ,పారిశుధ్యం తదితర అంశాలపై సర్కిల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పన్నులను సకాలంలో వసూలు చేయాలని ఆయన ఆదేశించారు.ఆస్తిపన్ను తదితర పన్నులను బిల్ కలెక్టర్ ద్వారా వెంటనే వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.రోడ్లు,పారిశుధ్యం పనులను ఎప్పకటిప్పుడు శుభ్రం చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.అనంతరం పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ ఆర్థిక సంవత్సరం రూ.5.47 కోట్ల నిర్దేశిత లక్ష్యానికి బిల్ కలెక్టర్లు బకాయిదారులపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కమిషనర్ కె.రవికుమార్ సూచించారు.పెద్ద మొత్తంలో బకాయి పడిన ఆస్తుల యాజమానుల జాబితాలను సిద్ధం చేసి వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.రాబోయే మూడు నెలల్లో రూ.5.47 కోట్ల లక్ష్యం నిర్దేశిత లక్ష్యాల అమలులో నిర్లక్ష్యం తగదని, లక్ష్యం పెట్టుకొని ఆస్తిపన్నును వసూలు చేయాలని అధికారులకు కమిషనర్ రవికుమార్ స్పష్టం చేశారు.రాబోయే మూడు నెలల పాటు రూ.5.47 కోట్ల మేర లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉండటంతో ఆస్తిపన్ను వసూళ్ల స్పెషల్ డ్రైవ్‌పై దృష్టి పెట్టాలని దిశ నిర్దేశం చేశారు.ఈ నేపథ్యంలోనే బకాయిదారులను గుర్తించి వారికి నోటీసులు జారీ చేయాలని నిర్ణయించారు.నోటీసులకు స్పందించకుంటే సీజ్ చేయడం లాంటి చర్యలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): మహేశ్వరం నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయం సాధించి ఎమ్మెల్యేగా ఎన్నికైనా మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిని బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.సోమవారం మండలంలోని మీర్కాన్‌పేట్ సర్పంచ్ బ్రాహ్మణపల్లి జ్యోతి చంద్రశేఖర్, ఎంపీటీసీ కాకి రాములు, గ్రామ అధ్యక్షుడు శివప్రసాద్ చారీ, గ్రామ బీఆర్ఎస్ నాయకులతో కలిసి సబితమ్మ నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇందిరగిండ్ల సత్తయ్య, సీనియర్ నాయకుడు బూచిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ కాకి రవి ముదిరాజ్, గ్రామ యూత్ అధ్యక్షుడు నందిగామ చంద్రశేఖర్,వార్డు సభ్యులు ఎన్.అరుణ శ్రవన్‌కుమార్,నాయకులు, కార్యకర్తలు ఈ యాదగిరి, ఎన్.దేవదాస్, ఎన్.నర్సింహ, పోచయ్య, ఎన్.ప్రభు ప్రలాద్,శ్రీకాంత్, ప్రకాష్, ఎన్.రవి, లింగం, మద్ది రమేష్, రాజేష్, మహేందర్, దేవేందర్, సతీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.మండి బిర్యానీ, ఎం బేకర్స్ ప్రారంభోత్సవం



తుర్కయంజల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మున్గనూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం మండి బిర్యానీ , ఎం బేకర్స్ ను వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ , నిర్వాహకులు మంగ్ల నాయక్ తో కలసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరం రోజురోజు కు అభివృద్ధి చెందుతున్నదని ఇలాంటి మంది బిర్యానీ బేకర్స్ లకుఅవశ్యకత ఉందన్నారు . మంది బిర్యాని పరంగా క్వాలిటీ పరంగా ఉండి ప్రజలకు సరసమైన ధరలో లభించాలన్నారు.కౌన్సిలర్లు సంగీత మోహన్, స్వాతి అమరేందర్ రెడ్డి,మునగనూర్ మాజీ సర్పంచ్ నక్క శ్రీనివాస్ గౌడ్ గారు, హయత్ రైతు సహకార బ్యాంక్ డైరెక్టర్ దోమలపల్లి అంజయ్య, దోమలపల్లి లక్ష్మణ్, కుమార్ గౌడ్, రాజు గౌడ్, దోమలపల్లి బాబు, నర్సింగ్ రావు, వెంకట్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, చెన్న రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మధుమేహ వ్యాధి వైద్య శిబిరం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 18 : ఆమనగల్లు మున్సిపాలిటీలో ఉన్న ఏవీఎస్ క్లినిక్ నిర్వాహకులు వర్కాల శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా షుగర్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎం ఏ. తాహీర్ డాక్టర్ చే మధుమోహ వ్యాధిగ్రస్తులను పరీక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు, ఈ వైద్య శిబిరంలో 280 మందిని రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏవీఎస్ క్లినిక్ డాక్టర్స్ బృఎందం డాక్టర్ ఎంఏ తాహెర్, షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ బి. సాధన రెడ్డి, చర్మవ్యాధి నిపుణులు, డాక్టర్. జునైద్ హైమద్, ఫ్యామిలీ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ ఏ. అరవింద్, ఫ్యామిలీ జనరల్ ఫిజీషియన్ ల్యాబ్ టెక్నీషియన్స్ నవీన్, శివ, ఏవీఎస్ క్లినిక్ నర్సు స్టాప్ అలివేలు, రేవతి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## రవాణ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ

★ శుభాకాంక్షలు తెలిపిన ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 18):తెలంగాణ రవాణ శాఖమంత్రిగా పొన్నం ప్రభాకర్ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రచారకమిటీ సభ్యులు, రంగారెడ్డి జిల్లా జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మదన్‌పాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, జగదీష్, దిలీప్‌రెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో

# డ్రైనేజీ సమస్య తీరునా



**మొదటిపేజీ తరువాయి...** రోడ్డుపై డ్రైనేజీ మురుగు నీరు పొంగి పొర్లడంతో దుర్గంధం చెంది స్థానికంగా ఉన్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఒక పక్క డ్రైనేజీ లైన్లు ఉన్నా వాటికి సరైన మరమత్తులు చేయకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొన్నదని స్థానిక 19వ వార్డు ప్రజలు తెలుపుతున్నారు.ఉదయం వేళ స్కూల్ విద్యార్థులు మురికి నీటిలో ప్రయాణం చేయాలంటే నరకయాతన పడే పరిస్థితి నెలకొందనీ,అటు ప్రయాణికులు, వాహనదారులు ఆ దారి గుండా రావాలన్న,పోవాలన్న ముక్కుపూటలదురుతున్నాయని అంటున్నారు.శ్రీరామ కాలనీలో ప్రధాన రహదారులలోనే ఇలాంటి పరిస్థితి ఉందంటే,మరి వీధులలో రోడ్లు,డ్రైనేజీ లైన్లు లేక ఎంతో అద్వానంగా ఉంటాయో గ్రహించగలరని అంటున్నారు స్థానికులు.ఈ సమస్యలపై స్థానికంగా ఉన్న 19వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ కమిషనర్, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.స్థానిక కౌన్సిలర్ ఇదే దారి గుండా పోతున్న వారికి వాసన రావడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. గతంలో మాజీ మంత్రి,స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ తమకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలోనే పనులు జరిపిస్తున్నారని ఆందోళన చెందుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో నెలకొన్న సమస్యలు పట్టించుకోక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.శ్రీరామ కాలనీలో సమస్యలు తీర్చేందుకు శాశ్వత పరిష్కారం చెయ్యకపోయినా కనీసం తాత్కాలికంగా నైనా డ్రైనేజీ సమస్యలు తీర్చాలని కోరుతున్నారు కాలనీ ప్రజలు. ఇకనైనా మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ కాలనీలో నెలకొన్న సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే స్థానిక కౌన్సిలర్ 19వ వార్డు సమస్యలు పట్టించుకోని ప్రధాన రహదారిపై పారుతున్న డ్రైనేజీ మురుగు సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు 19వ వార్డు ప్రజలు.

## చిన్నారులు చదువుతో పాటు ఆటలపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఒకటవ వార్డు రంగారెడ్డినగర్ కాలనీ పార్కులో రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ చిన్నారులు ఆడుకునే సామాగ్రిని ప్రారంభించారు. ఈ పరికరాలను స్థానిక కార్పొరేటర్ తలారి చంద్ర శేఖర్ సొంత నిధులతో ఏర్పాటు చేశారు. పార్కులో ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్న పిల్లలు చదువుతో పాటు ఆట పోటీల్లో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్, కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, బీజేఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, శ్రీనాథ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నాయకులు ఖాజాపాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18) : మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన దానకిషోర్‌ను మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే.కృష్ణమోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాబేర్ అలీ, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బీ.శరత్‌చంద్రలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

# వికారాబాద్ జిల్లా అభివృద్యే లక్ష్యంగా పని చేస్తా...

● నూతన ఎమ్మెల్యేలకు హార్దిక శుభాకాంక్షలు ● విస్డం స్కూల్ కరస్పాండెంట్ గౌస్ పటేల్, డైరెక్టర్ అజం పటేల్



స్పీకర్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

పూడూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలోని విస్డం హైస్కూల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,నూతనంగా ఎన్నికైన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తిరుపతి రెడ్డి లకు కరస్పాండెంట్ గౌస్ పటేల్ ఘనంగా షాల్వ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా



సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, పిఎసిఎస్ చైర్మన్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, పెంటయ్య, షకీల్, ఎంపీటీసీలు లక్ష్మణ్, ఆరీష్ ఖాన్ ,సర్పంచ్ రామస్వామి సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి అనంతయ్య సత్తార్ ఖలీల్ ఖాన్ సిరాజ్ ఎస్ఎంసి చైర్మన్ మేరాజ్ పటేల్ పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలం కబ్జా..?



మున్సిపల్ స్థలంలో నిర్మాణాలు కొనసాగిస్తున్న దృశ్యం

మొదటి పేజి తరువాయి..

28వ వార్డు గాంధీ కాలనీలో పాత పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న మున్సిపల్ స్థలాన్ని ఓ వ్యాపారి కబ్జా చేసి ధర్జాగా ఇళ్లు నిర్మాణం కొనసాగిస్తున్నారు. గతంలో అట్టి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే స్థానికులు అడ్డుకున్నారు. కాని ప్రస్తుతం ఓ వ్యాపారి ఆ స్థలాన్ని కబ్జాకు పాల్పడుతున్నప్పటికి మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ముట్టడంతో వారు మౌనం పాటిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కబ్జాకు గురైన స్థలంలో మున్సిపల్ అధికారులకు విధులు నిర్వహించడానికి సౌకర్యాలు ఉండేవని, ఆ సౌకర్యాలు ఇప్పుడు తొలగిపోవడంతో కాలీగా ఉన్న స్థలాన్ని స్థానిక వ్యక్తి కబ్జా చేసి భవనం నిర్మిస్తున్నాడని స్థానికులు తెలుపుతున్నారు. ఇది ఇలా ఉండగా... స్థానిక కౌన్సిలర్ మోముళ స్వాతి రాజ్ కుమార్ కూడా అక్రమ నిర్మాణంపై స్పందించకపోవడంతో స్థానికులు మండపడుతున్నారు. కాలనీకి ప్రథమ పౌరుడైన కౌన్సిలరే ఎందుకు చర్యలు తీసుకుంటలేరని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,స్థానిక కౌన్సిలర్ స్పందించి మున్సిపల్ స్థలం కబ్జా పట్ల చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నాఖబందిలో 1332 వాహనాలు సీజ్



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః జిల్లా లోని పోలీస్ అధికారులు ప్రతి ఒక్కరు తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో నాఖబంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి మాట్లాడుతూ... నాకాబందిలో పోలీస్ అధికారులు జిల్లాలో మొత్తం 1332ల వాహనాలు సీజ్ చేసినట్లు వారు తెలిపారు. అందులో ద్వి చక్ర వాహనాలు 487, త్రి చక్ర వాహనాలు 188, నాలుగు చక్రాల వాహనాలు 462, ఇతర వాహనాలు 190 ఉన్నాయన్నారు. కావున జిల్లా ప్రజలు ఎల్లప్పుడు పోలీస్ అధికారులకు సహకరించి జిల్లాలో శాంతిభద్రతలు కాపాడుటలో తమ వంతు సహాయాసహకారాలు అందించాలని, జిల్లాలో చట్ట వ్యతిరేఖ, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టుటకు ఎప్పుడైనా జిల్లాలో నాఖబండి, కార్డెన్ - సర్చ్, వెహికల్ చెకింగ్ మొదలగు కార్యకలాపాలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు ఇట్టి విషయం పై దృష్టి సరించి పోలీస్ అధికారులకు సహకరించాలని మనవి అని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి తెలిపారు.



# మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

★ జిల్లా అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు



వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలని జిల్లా అదనపు కలెక్టర్‌కి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిసెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు కానీ ఈ ఉచిత ప్రయాణంలో చాలా అనర్ధాలు, నష్టాలు ఉన్నాయన్నారు. ఆర్టిసి బస్సులో ఈ మహిళ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలన్నారు. నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తుల కు ఉచిత ప్రయాణాన్ని వర్తింప చేయకూడదన్నారు. ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికుల పై పడుతుంది తద్వారా ఆటో కార్మికులకు తీవ్ర నష్టానికి గురవుతున్నారు ఈ నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికుడికి నెలకు రూ. 3,000 చొప్పున ఆర్థిక సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రవిందర్ గారు, జిల్లా కో కన్వీనర్ కృష్ణ మహారాజ్,దోమ మండల అధ్యక్షులు యాదగిరి మహారాజ్, బాలు మారాజ్, పూడూర్ మండల నాయకులు అశోక్ మహారాజ్, పరిగి మండల అధ్యక్షులు మల్లేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి 22వ మహాపడి పూజ



మొదటి పేజి తరువాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం పాంబండ రామలింగేశ్వర స్వా మినీ దర్శించుకున్నారు. అనంతరం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అయ్యప్పస్వాములకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఎంపీపీ సత్య హరిచంద్ర, పిఎసిఎస్ చైర్మన్ నాగరాజు యాదవ్, స్థానిక సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బి.ఎస్ ఆంజనేయులు, మం డల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, స్థానిక ఎంపీటీసీ ఆనందం, మండల నా యకులు బాల ముకుందం, జోగు వెంకటయ్య గౌడ్, కనకం మోగులయ్య, రాంలా ల్, వెంకటేష్ గౌడ్, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన సీ.ఎం నర్సింహులు

వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః తెలంగాణ రాష్ట్ర నూతన అసెంబ్లీ స్పీకర్ గా బాధ్యతలు చేపట్టిన గడ్డం ప్రసాద్ కుమార్‌ను మోమిన్‌పేట్ మండల్ సిరిపురంకు చెందిన సీ.ఎం నర్సిములుమర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు మరెన్నో పదవులు అదిరోహించాలని ఆకాంక్షిస్తు పుష్పగుచ్చం అందజేస్తున్న ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు మండలానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న సీ.ఎం నర్సిములు

# ఈ నెల 22న కొడంగల్‌లో ఉచిత సంతాన సాఫల్యా శిబిరం



ఉచిత సంతాన సాఫ్యల శిబిరం కరపత్రాలను విడుదల చేస్తున్న వైద్యులు కే.వెంకటేశ్వర్లు తదితరులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 18): ఈ నెల 22న కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో గల గాయత్రి నర్సింగ్ హోంలో హైదరాబాద్‌లోని అవేర హస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యులు కే.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో కృష్ణంరాజు, అరబ్ రమేశ్, జీ.రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21, 28లలో మల్కాజిగిరిలో సదరం క్యాంపులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః ఈ నెల 21, 28 తేదీలలో మేడ్చల్ జిల్లాలోని,మల్కాజిగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో సదరం క్యాంపులను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామి ణాభివృద్ధి అధికారి దేవా సహాయం సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తపేర్కొన్నారు. జిల్లాలోని దివ్యాంగులు తమ సమీపంలోనిమీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోని, ఆధార్ కార్డ్, పోటో, స్లాట్ బుక్ చేసుకున్న రశీదు, మెడికల్ రిపోర్ట్స్ తో నిర్ణయించిన తేదీలలో మల్కాజిగిరి ప్రభుత్వ ఏరియా ఆ సుపత్రిలో నిర్వహిస్తున్న సదరం క్యాంపుకు హజర్ కావాలని ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్యాంపు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు.

# పనులు ప్రారంభం..సంక్షేమ సంరంభం.!

## అభివృద్ధి , సంక్షేమమే లక్ష్యంగా పాలన : రూ 32.13 లక్షల నిధులతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 18):పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్ పల్లి గ్రామం శాంతినగర్ లో 32.13 లక్షల నిధులతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో మన్నికగా ఉండేలా కోట్లాది నిధులతో సంక్షేమానికి బాటలు వేస్తున్నామన్నారు.ప్రజా ఆరోగ్యం కోసం డ్రైనేజ్ వ్యవస్థను గాడిలో పెట్టె భాధ్యత తీసుకుంటానని ఎక్కడైతే మురుగునీరు సమస్య ఉందో అక్కడ తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి మురుగునీరు రోడ్లపైన వెళ్లకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాజేంద్రనగర్ అభివృద్ధికోసం ప్రజలకిచ్చిన మాట కోసం అహర్నిశలు కష్ట పడుతానని మరొకసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి ధర్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్, సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి ,అనుముల జాన్ పాల్,సి హెచ్ శ్రీవర్ధన్ రెడ్డి, రగడంపల్లి శ్రవణ్, కోరని రవీందర్, దేవదాస్, పట్నం నరేష్, జబీన్ హుస్సేన్, ఎంపల్లి మోహన్ రెడ్డి, పెంజర్ల మోహన్, గిరిబాబు ,అరింట్ల విశాల్ ,వడ్లకొండ సురేష్ , మహేష్ ,అదిరాల అరుణ్ బాబు ,చిన్న ,సంతోష్ ,వెంకటే ష్, ఇటికాల రాజు, దర్గ స్వామి దాస్ ,లింగాల రాకేష్ ,అదిరాల మనోహర ,ప్రమీల ,పెంజర్ల ఇందిర ,జయమ్మ, శోభా తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో ఆటో యూనియన్ ధర్నా...



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ లకు మహాలక్ష్మీ పథకం కింద ఉచితంగా బస్సులలో ప్రయాణం కల్పించడంతో ఎవ్వరూ ఆటోలు ఎక్కకపోవడంతో ఆటో డ్రైవర్‌లు రోడ్డున పడ్డారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ ఆటో యూనియన్ ఆటో డ్రైవర్లకు సాయం చేయాలని కొరుతూ మున్సిపల్‌లోని మర్రిచెట్టు సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోలు నడపలేక ఫైనాన్స్ కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం ఆదుకొవాలని లే కుంటే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజి, రమేష్, రెడ్డి, రవి, సైదులు, రాజు, రాఘవులు, నరసింహ, శీను, కళ్యాణ్, వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్, డిప్యూటీ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 18); బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లోని 15, 16వ డివిజన్లో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, డి ఈ జ్యోతి, కార్పొరేటర్ బండారి మనోహర్, ఎర్ర జైహింద్, నాయకులు బాలింగని జంగయ్య, ఏ. ఈ వినిల్ గౌడ్ ,అధికారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మా పంటపొలాల్లోకి మురుగునీటి పారుదలను అరికట్టాలి

## జిల్లా కలెక్టర్, షాద్‌నగర్ ఎమ్మెల్యే, ఆర్డీఓ, నందిగామ తహసీల్దార్‌లకు బాధిత రైతుల వినతి



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): నందిగామ మండలం చేగూర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని 382, 828, 383, 384, 385, 386 సర్వే నెంబర్లలో గల మా 19ఎకరాల 29గుంటల పట్టా భూముల్లోకి చేగూర్ గ్రామం నుండి పారుదల జరుగుతున్న మురుగునీటిని అరికట్టాలని స్థానిక 17మంది రైతులు సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు, షాద్‌నగర్ ఎమ్యెల్యే వీర్లపల్లి శంకర్, షాద్‌నగర్ రాజస్వమండలాధికారి, నందిగామ తహసీల్ధార్‌లకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మరికల్ ఆంజనేయులు, బాలకిష్టి, మరికల్ శ్రీశైలం, యాదయ్య, పాండు, సురేష్, మహేందర్, కావలి ఆంజనేయులు, కావలి మధు, కావలి నర్సింహులు, కావలి ప్రభాకర్, కావలి రమేష్, కావలి లింగమయ్య, బాసాని శౌరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఏరువ మర్రెడ్డి, ఏరువ జోజిరెడ్డిలు విలేకరులతో మాట్లాడుతూ తాము సాగుచేసుకుని జీవనోపాధి పొందుతున్న చేగూర్ గ్రామ శివారు నందలి 6 సర్వే నెంబర్లలోని 19ఎకరాల 29గుంటల పట్టాభూమిలోకి చేగూర్ గ్రామం నుండి రాత్రి, పగలు తేడా లేకుండా వదులుతున్న మురుగునీటితో తమ పంట పొలాలు మురుగునీటిలో మునిగి పంటలు పూర్తిగా దెబ్బతింటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎలాంటి మురుగునీరు తమ పొలాల్లోకి వచ్చేది కాదని , గతకొంత కాలంగా అధికారుల పట్టింపులేనితనంతో చేగూర్ గ్రామం నుండి తమ పట్టాభూముల్లోకి మురుగునీరు చేరడం వల్ల పంటలు పండకపోగా కనీసం తమ భూముల్లో ఏర్పాటుచేసుకున్న దేవాలయానికి సైతం వెళ్ళలేని పరిస్థితి నెలకొన్నట్లు తెలిపారు. వెంటనే తమ భూములను పరిశీలించి మురుగునీటి పారుదలను అరికట్టాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్, షాద్‌నగర్ ఎమ్మెల్యే, ఆర్డీఓలతో పాటు నందిగామ తహసీల్ధార్‌లకు వినతిపత్రాలు అందజేసినట్లు బాధిత రైతులు తెలిపారు.

# గంజాయి అక్రమంగా నిలువ చేసిన వ్యక్తుల పై పీడీ యాక్ట్ నమోదు చేసిన పోలీసులు

## చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : డిసిపి జగదీశ్వర్ రెడ్డి







మొయినాబాద్ మేజర్ న్యూస్... పోలీసుల కళ్ళు కప్పి ఒరిస్సా రాష్ట్రం నుంచి 100 కేజీల గంజాయి తెచ్చి నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్న వ్యక్తులను మొయినాబాద్ పోలీసులు నార్కోటిక్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారని ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది డీసీపీ జగదీశ్వర్ రెడ్డి అడిషనల్ డిసిపి ర్ష్మీ పెరుమాళ్ చేవెల్ల ఏసిపి ప్రశాంత్ రెడ్డి సీఐ రంగ తో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు డీసీపీ జగదీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం అందాజా ఐదు గంటల సమయంలో ముడిమ్యాల రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తుందని సమాచారం మేరకు ఎస్సై కిషన్ సింగ్ కానిస్టేబుల్ దేవీ సింగ్ రాజు హోంగార్డు సత్తయ్య లతో కలిసి మండల పరిధిలోని శ్రీరామ్నగర్ వెంకటాపూర్ సురంగల్ గ్రామ శివారు ప్రాంతాల్లో గస్తీ తిరుగుతుండగా ఒక ఇద్దరు వ్యక్తులు మండలంలోని సురంగల గ్రామ శివారులో ఉన్న ఏఎంఆర్ వెంచర్ లోని ఒక చిన్న ప్లాట్ లో కొత్తగా నిర్మిస్తున్న ఇంటి ఆవరణలో గంజాయి అమ్ముతున్నారని ఒక నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే ఏఎన్నార్ వెంచర్ లోని రేకులతో నిర్మించిన ఇంటి దగ్గరకు పోలీసులు వెళ్లారు అక్కడ ఇద్దరు వ్యక్తులు షిఫ్ట్ డిజైర్ కార్ తో ప్లాటు ఒక స్కూటీతో అనుమానాస్పద స్థితిలో తిరుగుతూ పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు ఆ ఇద్దరి ఒకరి పేరు బావర్ ఖాన్ తండ్రి యాసీన్ ఖాన్ (37) నివాసం సెయింట్ కెనడి స్కూల్ దగ్గర మేడ్చల్ అతని సొంత గ్రామం ప్రతాప్ బస్తీ బికనీర్ రాజస్థాన్ వ్యక్తులను పట్టుకొని విచారించగా అతను పందాపూర్ ఒరిస్సా రాష్ట్రం నుండి మనోజ్ అనే వ్యక్తి దగ్గర సుమారు 100 కిలోల ఎండు గంజాయి 50 ప్యాకెట్లు ఐదు లక్షల 50 వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసి హైదరాబాదులో విక్రయించేందుకు షిఫ్ట్ డిజైర్ కారులో తీసుకొచ్చి సురంగల్ గ్రామ రెవెన్యూ లో నిలువచేసి గోప్యంగా దూల్పేట్ ప్రాంతానికి చెందిన సునీల్ సింగ్ కు అమ్మడానికి రాగా తను వేరే చోట ఉన్నానని తన బామ్మర్ది అయినా వినేష్ సింగ్ లేదా తన తమ్ముడు నితిన్ కు సురంగల్ గ్రామ రెవెన్యూ లో ఉన్న ఏఎంఆర్ వెంచర్ లో ఒక చిన్న ప్లాట్ లో కొత్తగా నిర్మిస్తున్న ఇంటిదగ్గర కి రమ్మని అక్కడ ఇద్దరిలో ఎవరికో ఒకరికి కిలోకి వెయ్యి రూపాయలు ఎక్కువ ధరకు అమ్మటానికి వచ్చాను అని వారు తెలిపినట్లు పోలీసులు తెలిపారు వివరాలు తెలుసుకున్న పోలీసులు మానవ తహసీల్దార్ గౌతం కుమార్ కు సమాచారం అందించారు వెంటనే కారులో ఉన్న గంజాయి ప్యాకెట్లతో పాటు ఇద్దరి వ్యక్తులను డిజైర్ కార్ నంబర్ 355279 స్కూటీ నెంబర్ 075749 రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని ఇద్దరూ వ్యక్తులపై మధ్య వార్తలు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు ఎవరైనా వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడిన పీడీ యాక్ట్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# మేడ్చల్ టీఎన్జీవో అధ్యక్షులుగా రవి ప్రకాష్ ఏకగ్రీవ ఎన్నిక

- 317 జీ.వో వల్ల అన్యాయానికి గురైన ఉద్యోగులకి న్యాయం
- వేతన సవరణకు ప్రభుత్వంతో చర్చలు
- టీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్



నూతన కమిటి సభ్యులు.



సమావేశంలో మాట్లాడుతున్న
టి.ఎన్.జీ.వో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశపు హాల్‌లో సోమవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో, జిల్లా టి.ఎన్.జీ.వో నూతన కమిటి ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బి. రవి ప్రకాష్ తిరిగి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులుగా ఆయన ఎన్నిక కావటం ఇది మూడోసారి. వారితో పాటు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి. భరత్ కుమార్,కోశాధికారిగా గిరికాంత్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్యామ్ పాల్, ఉపాధ్యక్షులుగా రవి చంద్ర,ఎస్. హరి, వి.శ్రీదేవిలు ఎన్నికయ్యారు. అలాగే,జాయింట్ సెక్రటరీలుగా – చందు, నాగరాజు, డి. రజిని, పారిజాతం, ఎం. పద్మలు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం. సురేష్,ప్రచార కార్యదర్శి వి.కొండల్‌లు ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యనిర్వాహక సభ్యులుగా అనిల్ కుమార్, కె. కార్తీక్, సజీద్, డి. అన్నపూర్ణలు ఎన్నికయ్యారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ సభ్యుడు పలుభాయ్ ఈశ్వర్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికైన సభ్యులందరినీ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఉత్తర్వులు అందజేసి, సత్కరించారు.వేతన సవరణకు చర్చలు – జగదీశ్వర్ :ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలను పరిష్కరించడానికి ప్రభుత్వంతో చర్చలు జరుపనున్నామన్నారు. త్వరలో 317 జీ.వో వల్ల అన్యాయానికి గురైన ఉద్యోగులకి న్యాయం జరిపిస్తాం అని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డుల ద్వారా సమగ్రమైన ఆరోగ్య కవరేజీని నిర్ధారించాలనీ ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగులందరికీ సకాలంలో జీతం భత్యాలు అందజేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను సత్వరమే క్లియరెన్స్ చేయాలని, పౌరుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి ఉద్యోగులందరూ సహకరించాలని కోరారు. పపరిపాలనా ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, కార్యకలాపాలను సులభతరం చేయడానికి, ప్రస్తుత ఉద్యోగులపై పనిభారాన్ని తగ్గించడం, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ప్రస్తుతం ఉన్న అన్ని ఖాళీలను నోటిఫికేషన్‌ల ద్వారా భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ , సెంట్రల్ యూనియన్ కోశాధికారి రామినేని శ్రీనివాస్ రావుసెంట్రల్ యూనియన్ ఈ.సి సభ్యుడు శశికాంత్ రెడ్డిరంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. లక్ష్మణ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఏఓ రామమోహన్ లు పాల్గొన్నారు.



నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం

# పనులు చేయమంటారు,కానీ బిల్లులు ఇవ్వరా...

- అధికారులపై సర్పంచులు ఫైర్
- గ్రామాలలో బెల్టుషాపులు నియంత్రించాలి
- అధికారులను కోరిన ప్రజా ప్రతినిధులు



అధికారులను ప్రశ్నిస్తున్న కేరెల్లి సర్పంచ్ నర్సింహారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః పనులు చేయమంటారు కానీ బిల్లులు ఇవ్వరా అని గ్రామ సర్పంచులు అధికారులపై ఫైర్ అయ్యారు. మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో సోమవారం ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు గ్రామపంచాయతీ పరిధిలో పనులు చేసి పదవీకాలం ముగుస్తున్న ఇంకా బిల్లులు రాకపోవడంతో బిల్లులు వెంటనే చెల్లించాలని అధికారులను కోరారు.చేరింది సర్పంచ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ స్కూల్ మరమ్మతుల ను చేసినా ఇంకా బిల్లులు రావడం లేదని ఎంఈఓ బాబు సింగ్ ను ప్రశ్నించారు.ఇదే కాకుండా కరెంటు సమస్య లూస్ పోల్స్ ఉన్నాయని,గ్రామంలో ని ట్రాన్స్ఫార్మర్ను ఒక చోటు నుంచి మరో చోటికి మార్చాలని ఎన్నిసార్లు లైన్మెన్ గోపాల్ కు చెప్పిన సమస్యను పరిష్కరించడం లేదని,దీంతో పై అధికారులకు విన్నవించుకున్న సమస్య పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి స్పందించిన ఏఈ వేణుగోపాల్ రెడ్డి సమస్య పరిష్కారం అయ్యేలా చూసానని తెలిపారు. డీసీఎం తండాలో నర్సరీని ఏర్పాటు చేయాలని సర్పంచ్ సునీత సభా దృష్టికి తీసుకువచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రాక అనేక ఇబ్బందులకు గురవు తున్నామని ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో బెల్ట్ షాపులను మూసివేయాలని సర్పంచ్ ఎంపీటీసీలు సంబంధిత అధికారులకు తెలిపారు.దీనికి స్పందించిన ఎస్ఐ వాణి ఇంకా ప్రభుత్వం నుండి ఇలాంటి ఇన్స్ట్రక్షన్స్ రాలేదని తెలిపారు.కేరెల్లి నుండి బుగ్గ రోడ్డులో కల్వర్టు నిర్మించాలని, కేరెల్లి గ్రామంలో స్పీడ్ బ్రేకర్లను వేయాలని ఆర్ఎంబి అధికారులను కోరినప్పటికీ ఇంకా ఎలాంటి స్పందన లేదని దయచేసి ఈ సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ నర్సింహారెడ్డి అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో చెన్నారెడ్డి,ఎంపీఓ షఫీఉల్లా ఖాన్,ఎంపీటీసీలు బసప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః జనవరి, 01 నాటికి 18 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న వారందరిని ఓటరు జాబితాలో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ లింగ్యా నాయక్ సూచించారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ బూత్ల వారిగా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ – 2024లో భాగంగా వచ్చే జనవరి, 01వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతి, యువకులందరూ ఓటర్లుగా నమోదయ్యేలా గట్టిగా కృషి చేయాలన్నారు. జనవరి, 6వ తేదీన డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, ఇట్టి జాబితాలో ఏమైనా ఆక్షేపణలు, ఆరోపణలు ఉంటే జనవరి 22వ తేదీ వరకు తెలియజేయాల్సి ఉంటుందని తెలియజేశారు. వచ్చిన ఆక్షేపణలను స్వీకరించి ఫిబ్రవరి 2వ తేదీ వరకు పరిశీలన పూర్తి చేసిన అనంతరం తుది ఓటర్ జాబితాను ప్రకటించడం జరుగుతుందని అయన తెలియజేసినారు. ఈ సమావేశంలో తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః తెలంగాణ శాసన సభాపతి వికారాబాద్ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆయన నివాసంలో జిల్లా అటవీ శాఖ అధికారి జి.జ్ఞానేశ్వర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి మొక్కను అందించారు.

# ప్రభుత్వం ఆటో డ్రైవర్‌లను ఆదుకోవాలి

## ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 18): ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడంతో ఆటో డ్రైవర్ జీవన స్థితి గతులు అగమ్యగోచరంగా మారాయని ఎంఐఎం కొడంగల్ నియోజవకర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్‌లు ఉపాధి కోల్పోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఆటో డ్రైవర్‌లు ప్రతీ రోజు ఆటో నడుపుతూ కుటుంబాలను పోషించుకునే వారని, ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణంతో వారికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఆటో డ్రైవర్‌ల ట్యాక్స్‌లను తగ్గించాలని, అదే విధంగా విద్యార్థులకు కేజీ టు పీజీ విద్యను అమలు చేయాలన్నారు. ఎంఐఎం పార్టీ ఎల్లవేళాల నిరుపేదల పక్షాన ఉంటుందని, ఆటో డ్రైవర్‌ల సమస్యలను పరిష్కరించేంత వరకు ఎంఐఎం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు, పోలీసు అధికారులు



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయవాది బి.వెంకటయ్య

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 18): చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కొడంగల్ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు వెంకటయ్య, సీనియర్ న్యాయవాది బస్వరాజ్, ఎస్సై భరత్‌రెడ్డి, ఏఎస్సైలు తెలిపారు. సోమవారం కొడంగల్ మండల పరిధిలోని పాత కొడంగల్ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు చిన్న వయసులో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురైనప్పుడు ఎలాంటి చర్యలకు అవకాశం ఉంటుందో వివరించారు. మైనర్‌లు వాహనాలను నడపడం చట్టరీత్యా నేరం అవుతుందని, మైనర్‌కు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బల్‌రాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః కుల్కచర్ల మండల కేంద్రంలో నూతనంగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ని పరిగిఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ గౌడ్, పాలేపల్లి నర్సింలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జిల్లా మెథడిస్ట్ క్రిస్మస్ వేడుకలు..

▶▶ ప్రతి ఒక్కరికి క్రీస్తు ప్రేమను సువార్తను తెలుపవలసిన అవసరం ఉంది ▶▶ ప్రపంచానికి ప్రేమను శాంతిని తెలిపింది క్రైస్తవం

▶▶ హైదరాబాద్ రీజినల్ కాన్ఫరెన్స్ మెథడిస్ట్.. బిషప్ డాక్టర్ ఎంఎ డానియేల్



మొయినాబాద్ మేజర్ న్యూస్ :మొయినాబాద్ మండల కేంద్రంలోని మెథడిస్ట్ డిస్ట్ గ్రౌండ్ లో మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి క్రిస్మస్ డిసెంబర్ మాసంలో ప్రతి ఏటా జరుపుకునేటువంటి ఆనవాయితీ క్రిస్మస్ సంబరాల్లో భాగంగా జిల్లా క్రిస్మస్ వేడుకలను 29 గ్రామాల మెథడిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున జిల్లా మొయినాబాద్ మెథోడ్ ఈస్ట్ జిల్లా క్రిస్మస్ వేడుకలను మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా అధికారి రెవరెండ్ పి విజయ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెథడిస్ట్ హైదరాబాద్ రీజినల్ కాన్ఫరెన్స్ బిషప్ ఎంఎ డానియల్. ఆశా డేనియల్. ఆల్ ఇండియా అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ విలియం. అర్ కుమార్. హెచ్ఆర్సీ కాన్ఫరెన్స్ ట్రెజరర్ రెవ. ఎ.స్టీవెన్.. హెచ్ ఆర్ సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ. రేవరెండ్.సి జి దయానంద్. హెచ్ఆర్సీ బెనువలెన్స్ ట్రెజరర్ ఈ. రాజప్రవీణ్ . హెచ్ఆర్సీ ప్రాపర్టీ కమిటీ చైర్మన్. వి. డి సామ్యూల్. హెచ్ఆర్సీ యూత్ ప్రెసిడెంట్ వినయ్ రాజ్. హెచ్ఆర్సీ యూత్ డైరెక్టర్. పాస్టర్ రెవరెండ్ జోయల్ ఇమ్మానియేల్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా 29 గ్రామాల మెథొడిస్ట్ సంఘాల నుంచి అశేషంగా తరలివచ్చినటువంటి క్రైస్తవ సంఘసులను ఉద్దేశించి బిషప్ డేనియల్ ప్రసంగిస్తూ క్రీస్తు కలిగినటువంటి ప్రేమను క్రైస్తవ బిడ్డలుగా ప్రతి ఒక్కరం కలిగి ఉండాలని క్రీస్తు ప్రేమను ఆయన సువార్తను ఈ సమాజానికి తెలుపాల్సిన అవసరత బాధ్యత క్రైస్తవ బిడ్డలుగా మనపై ఉందని క్రీస్తు ప్రేమను ప్రతి ఒక్కరు రుచిగొనేలా సువార్త చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు క్రీస్తు లోక రక్షకుడని ప్రపంచంలోనే క్రీస్తును ఎరిగినవారు ఎక్కువగా ఉన్నారని ఇంకా ఎంతోమంది క్రీస్తుని నమ్మకోకుండా ఉన్నారని అన్నారు యేసుక్రీస్తు సృష్టికర్త దేవాదిదేవుడు ఆయన మానవులైన మన కొరకు మన పాపములను క్షమించుటకుగాను పరిశుద్ధ రక్తము కార్చి పాప క్షమాపణ నన్ను మానవాళికి ఇచ్చుటకుగాను ఆయన అన్ని వదులుకొని ఈ భూమిపై ఏసుక్రీస్తు గా నరరూపి నరరూపము దాల్చి వచ్చాడని బెత్లహేము అనే గ్రామంలో మరియ గర్భమున పశువుల పాకలో పుట్టాడని ఏసుక్రీస్తు మన కొరకు సిలువపై మరణించి మానవ ఆలికి నరకము నుండి పరలోకమునకు దారులు వేశాడని పరలోక ద్వారాలు తెరిచారని క్రీస్తు ప్రేమ క్రీస్తు రక్త ప్రోక్షణ జరగకుంటే మానవాళికి పరలోకంలోనికి ప్రవేశం ఉండేది కాదని గుర్తు చేశారు నేటి యువత యువజన జీవితంలో క్రీస్తును గూర్చిన సువార్త కాడిని భుజాలపై మోయాలని ఎంతో భారం కలిగి సువార్తను ప్రకటించాలని ఇంకా ఎన్నో ఆత్మలను రక్షించి క్రీస్తు మార్గంలో నడిపించాలని క్రైస్తవ మంటే మతం కాదని క్రైస్తవం అంటే మార్గమని అన్నారు యవనస్తులు తల్లిదండ్రులను లోకసంబంధమైనటువంటి అనేక మైనటువంటి వాటికి మాదకద్ర వేలకు అలవాటు పడకుండా క్రీస్తు మార్గంలో నడిచి ఉన్నతలుగా ఎదగాలని వారు కోరారు అనంతరం ఆయన ప్రార్థన ఆశీర్వాదాలు తో ఈ కార్యక్రమం ముగిసింది అనంతరం మేతోడిస్ట్ సంఘంలో పాస్టల్ గా పనిచేస్తున్నటువంటి ఆయాసంగా పాస్టర్లకు క్రిస్మస్ గిఫ్ట్ లను ఆయన చేతుల మీదుగా అందజేశారు ఆ తర్వాత అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దలు షాబాద్ దర్శన్. డప్పు రాజు. ఎల్ ప్రవీణ్ మొయినాబాద్ మెథడిస్ట్ ఎం వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు కాడిగళ్ల ప్రణయ్ కుమార్. అడ్వైజర్లు చేవెళ్ల ప్రభు చరణ్. బోడ రాహుల్ . చిల్కూర్ ప్రభాకర్ . ప్రేమ్ కుమార్. దేవకుమార్ వార్డు మెంబర్ వెంకటేష్. టీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆలూరు రమేష్. మాది ఎం వై ఎఫ్ సభ్యులు హైదర్ షాకోట్ ప్రశాంత్ దేవదానం శ్రీధర్. ఆయా గ్రామాల మెథడిస్ట్ సంఘ సభ్యులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## రావిచేడ్‌లో ఘనంగా అయ్యప్ప మాలధారణ భక్తుల ఇరుముడులు

కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మా



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో సోమవారం అయ్యప్ప మాలధారణ భక్తుల ఆధ్వర్యంలో మహాపడిపూజ, ఇరుముడుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా మాలధారణ భక్తులు, గురుస్వాములు, నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పమాలధారణ భక్తులచే ఇరుముడుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మాజీ సర్పంచ్ వితలయ్య, కడ్తాల్ మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు బిచ్చ నాయక్, శ్రీధర్, రమేష్ గౌడ్, పి. నరేష్, రాఘువేందర్, శంకరయ్య, సంతోష్, రవి, అయ్యప్ప మాలధారణ భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్,రవికుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్18):రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,బొకే అందజేసి,శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవికుమార్. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఏలే నరేందర్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం ఉపాధ్యక్షుడు మస్నా అశోక్, కానంపేట్ నర్సింగ్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు డిసిసి అధికార ప్రతినిధి రూ. 10వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దొరగంటి జంగయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల17న మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి సోమవారం స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా స్థానిక పోస్టాఫీసు కాలనీకి చెందిన జహంగీర్ (బాబ్రీ), సత్తార్వాళ్ల తల్లి ఈ నెల 12న మృతిచెందిన విషయం తెలుసుకొని మృతురాలి కుటుంబీకులను గూడూరు



శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థికసహాయం అందించారు.మృతుల కుటుంబీకులను పరామర్శించిన సమయంలో డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి వెంట మండల కో–ఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్ బాబా, మాజీ ఎంపిటిసి గురిగల్లా లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ తిరునగరి వేణుగోపాల్, వార్డు సభ్యులు, నాయకులు మల్లయ్య, రాంచందర్‌నాయక్, మంకీ శ్రీను మమతా, రాయికంటి బీక్షపతి, మాలే మల్లేశ్‌గౌడ్, మహేష్, ఇమ్రాన్, ఎర్రొల్ల శ్రీకాంత్, రామకృష్ణ, రమేష్, శ్రీను, మధు, సాయి, విజేందర్ తదితరులున్నారు.

## రోడ్ల విస్తరణ వెంటనే చేపట్టాలి

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేత



తుర్కయంజా మున్సిపాలిటీ మేజర్ న్యూస్ ( డిసెంబర్ 18): యంజాల్ మున్సిపాలిటీలో ఇంజాపూర్ 13వ వార్డులో ల్యాండ్ మార్క్ కాలనీలోని స్నేహపురి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిని, పొడిగించి రోడ్డు విస్తరణ చేపట్టాలని స్నేహపురి కాలనీ వాసులు మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి మరియు వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ కి వినతి పత్రం సోమవారం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే సహకారంతో రోడ్లు విస్తరణ కోసం కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. రాబోయే బడ్జెట్ సమావేశం లో ఈ యొక్క పనులకు ఆమోదం తెలిపి, పనులు చేపడుతామని భరోసా ఇవ్వడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బొక్క వంశీధర్ రెడ్డి,స్నేహపురి కాలనీ అధ్యక్షులు రాం రెడ్డి,ఉపాధ్యక్షులు గౌరిశంకర్, సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య, కార్యదర్శి అచ్యుత్ రెడ్డి,కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్, కాలనీ వాసులు లవకుమార్, ధనరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 18 : జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణ ఆదేశానుసారం లయ న్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. వృ ఎద్ధులకు, కంటి చూపు మందగించిన వారికి లయన్స్ క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని క్లబ్ ఫాస్ట్ రీజియన్ చైర్మన్ ఎం. చంద్రశేఖర్ అన్నారు. నియోజకవర్గ స్థాయిలో లయన్స్ క్లబ్ నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు ఏం. చంద్రశేఖర్ 95 మందికి కంటి శుక్లాల పరీక్షలు నిర్వహించగా అందులో 35 మందిని ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రికి తరలించినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కొరివి వెంకటయ్య, సంయుక్త కార్యదర్శి ఎంగలీ బాలకృష్ణ, ఫాస్ట్ రీజియన్ చైర్మన్ ఏం. చంద్రశేఖర్, సభ్యులు కర్నాటి కొండల్ రెడ్డి, క్లబ్ పి ఆర్ ఓ పాషాపాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగునని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయం మూడో వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సన్నిధానంలో స్వాములు పవిత్రమైన పూజలు చేయడం వలన కోరిన కోరికలు నెరవేరునని అన్నారు.అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. అయ్యప్ప స్వామి దేవాలయం మూడవ వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమని కొనియాడారు. దేవాలయ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ముందుగా అయ్యప్ప గురు స్వామికి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాయిని సత్యనారాయణ, పొట్టి రాములు, బూడిద నర్సింహారెడ్డి, జి.సత్యనారాయణ, ముత్యాల మహేందర్, రాఘవేందర్, బాలు నాయక్ అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన ప్రభుకు అన్నాభిషేకం

# పంచగిరి వాసునికి పంచామృతాభిషేకం

● ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ ● అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగిన అయ్యప్ప కొండ



కుల్కచర్ల మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః అఖిలాండకోటి బ్రహ్మోండ నాయకుడు హరిహరసతుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా స్వాముల శరణు ఘోషతో నిర్వహించారు. పంచాగిరి వాసునికి పంచామృతాభిషేకం ఐదు కొండల స్వామికి అన్నాభిషేకం స్వామి శరణం అయ్యప్ప శరణం స్వామియే అయ్యప్ప అంటూ అయ్యప్ప కొండ అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది అయ్యప్ప కొండలో ఉదయం మహాగణపతి, హోమం నవగ్రహ పూజ, అనంతరం అయ్యప్ప స్వామి పడిపూజ ప్రారంభమైంది అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని ముందుగాఅన్నాభిషేకం, పంచామృతాభిషేకం, అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ భజన పాటలు పాడుతూ అయ్యప్ప స్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దర్శించుకున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



బ్రహ్మాండ నాయకుడు హరిహరసత్తులు అయ్యప్ప స్వామి పడిపూజ సందర్భంగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిలుఅయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మండల పరిధిలోని శ్రీపాంబండ రామలింగేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు భక్తి భావనతో కలిగి ఉండాలని వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు పలువురు ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్దపీఠ

– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(డిసెంబర్ 18) : మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీఠ వేస్తున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశం సోమవారం చైర్మన్ కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజీవ్ గృహకల్ప కాలనీలో 9 షాపింగ్ కాంప్లెక్స్, శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీలోని మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్‌కుఈ నెల 23న వేలం పాట గురించి చర్చించినట్లు, వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా అలయాల వద్ద ఏర్పాట్లు, మున్సిపాలిటీకి కొత్త ట్రాక్టర్, స్వచ్ఛ్ అటో కొనుగోలుతో పాటు పలు అంశాలపై కౌన్సిల్ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ నింతరం కృషి చేస్తుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషన్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, భైర హిమా, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సామల శ్రీలత, సుర్వి రవీందర్, అబ్బవతి సరిత, మోట్టుపల్లి పోచమ్మ, సుర్వి సుధాలక్ష్మి, బద్దం మమత, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, ఏఈ నరేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు.

## ప్రజా వాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

● జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) విజయేందర్ రెడ్డి
● ప్రజా వాణికి 180 అర్జీలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః ప్రజా వాణి కి వచ్చిన పిర్యాదు లను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) విజయేందర్ రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రా వతితో కలిసి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన 180 వినతులను స్వీకరించడం జరిగింది. ప్రజావాణి కి జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు పరిష్కరించు కోవడానికి అర్జిదారులకు



అనుమతి నిచ్చింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం అన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకోవడానికి ప్రజావాణి ఓ చక్కని వేదిక అన్నారు. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకంతో కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా పని చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రతి సోమవారం తప్పనిసరిగా జిల్లా అధికారులు ప్రజావాణి కి హాజరు కావాలన్నారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 180 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టరేట్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిరు పేద కుటుంబానికి అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

దోమ,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః దోమ మండల పరిధిలోనిబొంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుబొంపల్లి గ్రామానికి చెందిన అప్పగాళ్ల అడివయ్య ఆదివారం రాత్రి అకాల మరణం చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కుటుంబాన్నికి ఆర్థిక సాయం అందించి, కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామన్ని కుటుంబానికీ భరోసాని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బొంపల్లి గ్రామా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చంద్రశేఖర్ , రాము, బషీర్, ఖలీల్, హైమద్, రమేష్, యాదయ్య,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం

### రాగి తీగలు తీగలు చోరి



దుండగులు ధ్వంసం చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) : మండలంలోని తిప్పాయిగూడ, తాళ్లపల్లి గూడ గ్రామ పంట పొలాల్లో ఉన్న 25కేవీ సామర్థ్యం గల త్రీ–ఫేజ్ విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లను గుర్తు తెలియని వ్యక్తులు ఈ నెల 15న రాత్రి ధ్వంసం చేసి, రాగి తీగను అపహరించారు. చోరికి గురైన ట్రాన్స్‌పార్మర్ల ద్వారా పంట పొలాల్లో ఉన్న మోటర్లకు సాగునీరు అందిస్తున్నారు. చోరికి గురైన ట్రాన్స్‌ఫార్మర్ల విలువ సుమారు రూ. 30 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. సంబంధిత రైతులు ఇచ్చిన సమాచారం మేరకు ఏఈ సత్యనారాయణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## వైభవంగా శ్రీ సీతా రామస్వామి దేవాలయ వార్షికోత్సవం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః శ్రీ సీతారామస్వామి దేవాలయంలో శ్రీ రామ కోటి స్థూపము 30 వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు.సోమ వారంతూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ లో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానములో శ్రీ రామ కోటి స్థూపము 30 వ వార్షికోత్సవం సందర్భంగా ముందుగా శివాలయంలో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజాలు నిర్వహించి, అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పలువురు భక్తులు ప్రత్యేక పూజాలు నిర్వహించారు, హోమం కార్యక్రమము నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బెజగం ఆనందరావు దంపతులు, రామాలయం చైర్మన్ పన్నాల సుధాకర్ రెడ్డి, ధర్మకర్తలు సత్యప్రభు, బక్కోళ్ల రాణి, కోనేరు సరిత, పూజారి సీతారామచార్యులు, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రామారావు, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహ్మారెడ్డి, హరి–వేధ దంపతులు, స్థానికులు పెండం యాదగిరి, సముద్రాల లక్ష్మయ్య, బేజగం నాగేంద్ర్, పలువురు నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ కొమురెల్లి మల్లికార్జున్న జాతర ఉత్సవాలు



బషీరాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః బషీరాబాద్ మండల పరిధిలోని కోర్విచేడ్ శివారులో వెలసిన శ్రీ కొమురెల్లి మల్లన్న జాతరకు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. పక్క రాష్టం కర్ణాటక తెలంగాణ రాష్ట్రానికి అనుకొని ఉన్న గ్రామాల నుంచి సైతం పెద్ద సంఖ్యలు భక్తులు తరలివచ్చారు ధూప దీపన విద్యాల సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలు బోనాలు పల్లకి ఊరేగింపు డప్పులతో ఘనంగా జరిగాయి ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యూత్ ప్రభంజనం అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొని వచ్చిన అందరికీ జాతర శుభాకాంక్షలు తెలియజేశారు.



## పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

- ప్రజావాణిలో కలెక్టర్‌కి సిపిఐ పార్టీ వినతిపత్రం
- రచ్చ కిషన్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అక్రమ సెల్లార్లు,కమర్షియల్ షెడ్ల నిర్మాణాలపై సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ... పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజ న్లలో అక్రమ నిర్మాణాలు, కమర్షియల్ షెడ్లు,సెల్లార్లు జరుగుతున్నాయని ఎన్నోసా ర్లు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ అన్నారు. అధికారులు అక్రమనిర్మాణ దారులకు పూర్తిగా వంత పాడుతున్నారనీ అన్నారు. వివిధ దినపత్రికల్లో వార్తా కథనాలు వచ్చిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనీ,దీంతో కార్పొరేషన్‌కు రావలసిన ఆదాయానికి గండి పడుతుందన్నారు. అనుమతి లేని నిర్మాణాలు, షెడ్లు, సెల్లార్ల పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ తరుపున ప్రజావాణిలో వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూతం ఐలయ్య, మాచర్ల కనకయ్య,గొల్లెన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

### పాల్గొన్న తెలంగాణ అసెంబ్లీ సభాపతి గడ్డం ప్రసాద్



రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రసాద్ కుమార్

కుల్కచర్ల మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించిన పరిగి నియోజకవర్గం పరిధిలోని కుల్కచర్ల మండలంకు వచ్చినతెలంగాణ అసెంబ్లీ సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్‌ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటి సారిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బండవెల్కిచర్ల లో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో,ఎమ్మెల్యే టి.రాంమెహన్ రెడ్డి కొడంగల్ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన మధు మోహన్



అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన మధు మోహన్

మహేశ్వరం, మేజర్ న్యూస్ (డిసెంబరు 18) : తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల రెండో వార్డులో మున్సిపాలిటీ సాధారణ నిధుల నుండి 10 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పనులను చైర్మన్ కంటెకార్ మధు మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ వ్యాప్తంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు వార్డుల వారీగా ప్రారంభిస్తున్నామని తెలిపారు అదేవిధంగా రావిరాల లోని ఓంకారేశ్వర స్వామి టెంపుల్ నుండి నక్క మహేష్ ఇంటి వరకు అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించామని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోధ యాదగి రి రెడ్డి వై శివకుమార్ గౌడ్ , స్థానిక కాలనీవాసులు అంబోజి శ్రీకాంత్ యాదవ్ ,ఆకుల రమేష్ ముదిరాజ్ ,లింగం నరసింహ ,పాశం జనార్దన్ ,సుక్క సుజీవన్ పాశం సురేష్ ,పాశం నరసింహ స్థానిక యువకులు తదితరులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు

### వెనుకాడుతున్న కమిషనర్‌ను విధుల నుండి తప్పించాలి

### – కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్



అక్రమ నిర్మాణాల ఫోటోలు చూపుతున్నా కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 18) : పోచారం మున్సిపాలిటీలో జోరుగా నిర్మాణాలు జరుగుతున్న కమిషనర్ కనీసం చర్యలు తీసుకోవడంలో విఫలమైతున్నారని కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం అవరణలో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ యంనంపేట్ శ్రీనిధి కళాశాలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పిర్యాదు చేసి ఆరు నెలలు గడుస్తున్న కమిషనర్ దానిపై విచారణ చేయక పోవడం పై మండిపడ్డారు. అంతే కాకుండా మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి, తదితర ప్రాంతాలలో జోరుగా అనుమతులు లేకుండా కొన్ని కడుతుంటే, మరికొన్ని అనుమతులకు మించి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని అరోపించారు. కమిషనర్ అక్రమాలపై పట్టించుకోవడం లేదని, కమిషనర్‌ను వెంటనే విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసనసభాపతిని కలిసిన సీనియర్ న్యాయవాది బాల ముకుందం



శుభాకాంక్షలు తెలుపుతున్న బాలముకుందం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ నీ సీనియర్ న్యాయవాది బాలముకుంద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలో పర్యటించిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి అందించాలని ఆయన కోరడం జరిగింది, కార్యక్రమంలో తాండూరు పరిగి శాసనసభ్యులు, రామ్మోహన్ రెడ్డి, బుయ్యని మనోహర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



విలేకరులతో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన పరిగిలో ఎమ్మెల్యే టి. రాంమ్మోహన్ రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు.... వికారాబాద్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో అన్ని రోడ్లను అధునికరిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు అమలుంచేశామని తెలిపారు. ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా మహిళలు ఆనందంగా ఉన్నారని మహిళలే ఈ రోజు తనతో చెప్పారని పేర్కొన్నారు. మిగతా గ్యారెంటీలు కూడా త్వరలోనే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల మాజీ జడ్పీటిసి సభ్యులు చంద్రయ్య, మాజీ సర్పంచ్ సిద్ధాంతి పార్థ సారథి, ఎర్రగడ్డ పల్లి కృష్ణ, హన్మంతు ముదిరాజ్, ఎర్రగడ్డ పల్లి గోపాల్, బండలింటి మహిపాల్, ఎజాజ్, ఆనంద్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేయాలి

### – పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 18) : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని రాసుమళ్లగూడ, నాగుల పల్లి, ఎలికట్ట, పీర్లగూడ, చౌలపల్లి, కిషన్‌నగర్, హాజిపల్లి, చింతగూడ, నేరేళ్ల చెరువు, బూర్గుల, కమ్మదనం, చిల్కమర్రి గ్రామాల్లో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలుపు, ఓట ములు సహజమని, ప్రజా సేవ చేసేందుకు తాను ఎళ్లవేలలా ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. ఎన్నికల ఫలితాలపై నాయకులు, కార్యకర్తలు అధైర్యపడవద్దని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆయన వివరించారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాతి శ్రీనివాస్, లష్కర్ నాయక్, శివ, శ్యాం సుందర్ రెడ్డి, లింగం, ఇస్నాతి గంగాధర్, సతీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను.
వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
షాబాద్ - మండలం,
మీర్ పేట - మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9000116345
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 082

## ఏయూలో క్యాంపస్ టూ కార్పొరేట్

### అంశంపై బిటెక్ విద్యార్థులకు అవగాహన



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 18): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో సిఎస్ఐ, టాస్క్ సహకారంతో పరిశ్రమల్లో సాఫ్ట్ స్కిల్స్ పాత్రను అర్థం చేసుకునేందుకు బిటెక్ మూడవ సంవత్సరం విద్యార్థులకు క్యాంపస్ టూ కార్పొరేట్ కనెక్ట్ అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్సిస్ టెక్నాలజీ సోల్యూషన్స్ సిఈఓ ప్రవీణ్ కుమార్ మదారి, ప్రో.వి.విజయకుమార్, డా.ఎ.మల్లికార్జునరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మృదువైన నైపుణ్యాల ప్రాముఖ్యతను కార్డినేటర్ సరళ, ప్రో.వి.విజయ్‌కుమార్ వివరిస్తూ కార్పొరేట్ రంగంలో విజయం సాధించడానికి నైపుణ్యాలను మెరుగుపరచడంతో పాత్రను తెలిపారు. పరిశ్రమల్లో విజయం సాధించడానికి సాఫ్ట్‌స్కిల్స్‌ను పెంపొందించుకోవాల్సిన అవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏయూలో రోబోటిక్స్-నానోటెక్నాలజీ

### కౌన్సిల్ బ్రాంచ్ చాప్టర్ ప్రారంభం




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 18): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనవర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఐఇఇఇ రోటోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ-నానో టెక్నాలజీ కౌన్సిలర్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్‌ను ఐఇఇఇ రోటోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ హైదరాబాద్ సెక్షన్ చైర్‌డాక్టర్ జె.సుదర్శన్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నానోటెక్నాలజీ మండలి చైర్‌డాక్టర్ శివసుబ్రమణి, ఆర్ఏఎస్ అండ్ ఎన్‌టిసి ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు స్వాతి(చైర్) ప్రజ్వల్(వైస్-చైర్), చరణ్ సన్నీ హాజరై రెండు విశిష్ట రంగాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ కె.శ్రీనివాసచలపతి, డాక్టర్ ఎస్.మధు, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జె.కుమార్ సిద్దాని, ప్రొఫెసర్ లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం: ఇరిగేషన్ ఏఇ పరమేష్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 18):

చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ పరిధుల్లో నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఇ పరమేష్ హెచ్చరించారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నాడెం చెరువు పరిసరాలను సోమవారం ఆయన పరిశీలించారు. సర్వేనంబర్‌లు 810, 814లలో బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నాయని చెరువు పట్టాదారులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇరిగేషన్ ఏఇ పరమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగారెడ్డి సిబ్బందితో చేరుకొని నిర్మాణాలను పరిశీలించారు. గ్రామపంచాయతీ నుంచి అనుమతులు ఉన్నాయని నిర్మాణదారులు చెప్పగా ఇరిగేషన్ శాఖ నుండి ఎన్‌ఓసిలు తీసుకోవాలని ఏఇ స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కూల్చివే యాలని ఏఇ పంచాయతీ కార్యదర్శి లింగారెడ్డికి సూచించారు. ఈ సందర్భంగా పట్టాదారులకు, నిర్మాణదారులకు మధ్య వాగ్వాదం జరిగింది. చెరువు పరిసరాలలో ఇష్టానుసారం కట్టడాలు చేస్తున్నారని గతంలో అధికారులకు ఫిర్యాదు చేసిన నిర్మాణ పనులు చేస్తున్నారని పట్టాదారులు పేర్కొన్నారు. భూమి సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తే సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు అధికారులతో అన్నారు.

# టీఎస్ ఆర్టీసీ కార్గో బస్సుల సేవలను వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలి

### ● జోనల్ ఇంచార్జ్ మధు సూధన్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః టీఎస్ ఆర్టీసీ కార్గో బస్ సేవలను వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని జోనల్ ఇంచార్జ్ మధుసూదన్ అన్నారు.సోమవారం టిఎస్ ఆర్టిసి లాజిస్టిక్స్ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఇంచార్జ మధుసూదన్ ఆదేశాల మేరకు హకీంపేట్ డిపో పరిధిలో ఉన్న దేవరయంజాల్, వివిధ కంపెనీలకు సంబంధించిన గోడౌన్ల జోన్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు, రీజియన్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు, సికింద్రాబాద్ రీజియన్ లాజిస్టిక్స్ ఇంచార్జ్ వెంకట నరసయ్య ఆధ్వర్యంలో మార్కెటింగ్ చేయడం జరుగుతుందని, ఆయన అన్నారు. కొత్తగా లాజిస్టిక్స్ ప్రవేశపెట్టిన విధివిధానాలను కంపెనీలకు సంబంధించిన మేనేజర్లకు తెలియపరచారు. ముఖ్యంగా ఎవరైతే బల్క్ బుకింగ్ చేస్తారో వారే కార్పొరేట్ బిజినెస్ ఎక్కువగా ఇస్తారన్నారు. వారికి 50 కిలోల లోపు ఉన్న పార్సెల్ కు అంతరాష్ట్రంలో కేవలం రూ.100/- రూపాయలకు మాత్రమే పంపించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు రూ.150/- రూపాయలు లోపు చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని కార్పొరేట్ బిజినెస్ వారు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. మరిన్ని వివరాల కోసం 9154298832, 91542197752లకు ఫోన్ చేయగలరు. ఈ కార్యక్రమంలో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జేస్ రెడ్డి, ఇతర మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు.



## బృహత్ పల్లె ప్రకృతి వనంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించేవిధంగా కృషి - సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి



బృహత పల్లె ప్రకృతి వనంలో మొక్కలను పరిశీలిస్తున్న సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 18) : రానున్న వేసవిలో బృహత్ వనంలో మొక్కల సంరక్షణకు పటిష్టమైన చర్యలు చేపడుతన్నామని సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామంలోని బృహత్ పల్లె ప్రకృతి వనం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా బృహత్ పల్లె ప్రకృతి వనంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించామని, నేడు పండ్లు కాయలను ఇస్తున్నాయని, రానున్న వేసవిలో చెట్లు మొక్కలు ఎండిపోకుండా పిటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. త్వరలో పార్కు సంరక్షణ కోసం ఇద్దరు సంరక్షులను ఏర్పాటు చేస్తామని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో గ్రామాన్ని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలకు నీటి విడుదలకు వినతి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః శామీర్‌పేట పెద్ద చెరువు నుండి యాసంగి పంటలకు నీటి విడుదల చేయుట ఇరిగేషన్ ఏఈఈ ప్రశాంత్ కు వినతి పత్రం అందజేసిన శామీర్‌పేట ఎంపీపీ ఎల్లుబాయి బాబు సోమవారం శామీర్‌పేట పెద్ద చెరువు నుండి యాసంగి పంటలో 2023-2024 సం.నకు ఈ క్రింది గ్రామాలకు నీరు విడుదల చేయమని కోరారు. శామీర్‌పేట,అలియాబాద్, జగ్గంగూడ గ్రామాలకు వారి వాటాలో ఏడాదికి 2000 ఎకరాల పంటలకు సాగునీరు అవసరమని శామీర్‌పేట పెద్ద చెరువు నుండి యాసంగి వరి పంటకు నీరు విడుదల చేయగలరని ఎంపీపీ దాసరి ఎల్లుభాయి. బాబు కోరారు.

## ప్రజావాణికి వచ్చే ఆర్జీదారులకు మధ్యాహ్న భోజనం

### తన కుమార్తె సరియురెడ్డి జన్మదిన కానుకగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి వద్ద మధ్నాహ్న భోజనం ఏర్పాటు చేస్తానన్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి



మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఆర్జీదారులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 18):

ఘట్‌కేసర్ మండల పరిషత్ అధ్యక్షులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి తన కుమార్తె సరియురెడ్డి జన్మదిన కానుకగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి సమస్యలపై ఆర్జీలు సమర్పించేందుకు వచ్చిన ఆర్జీదారులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తన కుమార్తె జన్మదినం సందర్భంగా ఇక ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి వచ్చే ఆర్జీదారులకు తన వైఎస్ రెడ్డి ట్రస్టు ద్వారా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ప్రజలు విన్నవించుకున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎం.పద్మారావు, మహిళలు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్, 18): గ్రామంలో ఆన్‌లైన్ గృహనిర్మాణ అనుమతుల ద్వారా వచ్చిన అదాయాన్ని గ్రామపంచాయతీ ఖర్చులకై వినియోగిం చేందుకు, ఘట్‌కేసర్ మండల హెడ్ క్వాటర్‌లో సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని, ట్యాంకర్ల ద్వారా మొక్కలకు చేస్తున్న నీటి సరఫరాకు ఎన్‌ఆర్‌ఈజిఎస్ ద్వారా చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎంపిఓ నందకిషోర్‌కు అవుశాపూర్ గ్రామ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరిమచ్చేందర్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు.

సూర్య

మంగళవారం
19 డిసెంబర్ 2023

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

## ప్రపంచానికి శాంతిని ప్రేమను పంచింది క్రైస్తవం : బిషప్ ఎంఏ డానియల్





మొయినాబాద్ మేజర్ న్యూస్ : డిసెంబర్ మాసం అనగానే ప్రపంచంలో క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ సోదరులు మునిగి తేలుతారని ప్రపంచంలో శాంతిని సమాధానాన్ని ప్రేమను పంచడంలో క్రైస్తవ లోకం ముందుంటుందని క్రీస్తు పంచిన ప్రేమనే ఈ లోకానికి మనం ఇవ్వాలని మెథడిస్ట్ చర్చి బిషప్ ఎం ఏ డేనియల్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని ఎమ్మార్ సిహెచ్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి ఆవరణలో డిస్టిక్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని పాటలు క్రైస్తవ సాంస్కృతిక కార్యక్రమాలు మొయినాబాద్ మెథడిస్ట్ చర్చ్ డిఎస్ విజయ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిషప్ ఎంఏ డేనియల్ పాల్గొని ఏసుక్రీస్తు 2000 సంవత్సరాల క్రితం మానవ రూపం దాల్చి మనుషులు చేసే పాపాలు అరాచకాలు రూపుమాపేందుకు తను రిక్తుడై తను ఉన్నంతవరను తగ్గించుకొని మనిషికి దేవునికి మధ్య ఉన్న ఆగాదాన్ని తొలగించడానికి మనలో ఒకడిగా జీవించి దేవునితో సంబంధాలు మానవునికి ఎలా ఉండాలని ఎలా ఉంటే పరలోక రాజ్యం వెళ్లడానికి మార్గం సుగమయితుందని ఆయన మనకు సూచించారని ఆయన తెలిపారు ముఖ్యంగా సమాజంలో ప్రేమ శాంతి సమాధానాన్ని నెలకొల్పడంలో క్రైస్తవ్యం ముందుంటుందని ఆయన తెలిపారు క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రార్థించేటప్పుడు గ్రామాల్లో వార్డ్ మెంబర్లతో మొదలుకొని దేశ ప్రధాని వరకు బాగుండాలని నిత్యమా దేవుని ప్రార్థిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 60 మంది పాస్టర్లకు క్రిస్మస్ కానుకగా బట్టలు అందించారు ఈ కార్యక్రమంలో మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం పుణ్యకార్యం

★నందిగామ పూర్వపు సి.ఐ రామయ్య దంపతులచే అయ్యప్పమాలధారణ భక్తులకు అన్నదానం

★మాలధారణభక్తులు,అయ్యప్ప ఆలయకమిటి ఆధ్వర్యంలో సి.ఐ దంపతులకు సత్కారం





నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): అన్ని దానాల్లోకెల్లా అన్నదానం చేయడం పుణ్యకార్యమని నందిగామ పూర్వపు సి.ఐ, ఈస్ట్‌మారెడ్‌పల్లి ప్రస్తుత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. రామయ్య అన్నారు. అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదానం చేసే అవకాశం తమ కుటుంబానికి దక్కడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలకేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయాన్ని తన సతీమణి మాధవి, కుటుంబీకులతో కలిసి సి.ఐ రామయ్య సందర్శించారు. ఈసందర్భంగా గురుస్వామి హరిజీవన్ మాలధారణ భక్తులు, గురుస్వాములు, ఆలయకమిటి సభ్యులతో కలిసి ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం పూర్వపు సి.ఐ రామయ్య దంపతులచే అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాలధారణ భక్తులు, గురుస్వాములు, ఆలయకమిటి సభ్యుల ఆధ్వర్యంలో పూర్వపు సి.ఐ రామయ్య, మాధవి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామయ్య మాట్లాడుతూ అయ్యప్ప ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరికీ మంచి జరగాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దేపల్లె కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య, మాలధారణ గురుస్వాములు, భక్తులు దేపల్లె అశోక్ గౌడ్, తుమ్మల నర్సిహులు యాదవ్, జటావత్ లక్ష్మణ్‌నాయక్, బి.జంగయ్యగౌడ్, బి.కృష్ణ యాదవ్, నంబరాజు, శివకుమార్‌గౌడ్, కావలి ప్రభాకర్‌యాదవ్, పాండు, పలువురు రాజకీయనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ అనాధలు మానసిక వైకల్యం గలవారికి దొరికిన నీడ



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 18); బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ లో ఉన్న మాతృదేవోభవ అనాధా శ్రమం షెడ్ ప్రారంభోత్సవం చేశారు. మహేశ్వర నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్లో ఉన్న దేవోభవ అనాధ ఆశ్రమానికి ఆదివారం ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ హోప్ ఫర్ స్పందన వారి ఆర్థిక సహకారంతో నిర్మితమైన మాతృదేవోభవ అనాధ ఆశ్రమ షెడ్డు ని న్యూ జెర్సీ కి చెందిన అనంత్ కోట, శాంతి కోటా దంపతులచే మాతృదేవోభవ వ్యవస్థాపకుల సమక్షంలో ప్రారంభించారు. సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ షెడ్డులో 200 మందికి పైగా మానసిక వికలాంగులు ఆశ్రయం పొందవచ్చు అని నిత్య అన్నదానంలో భాగంగా లక్ష రూపాయల విలువ గలిగిన వంట సామాగ్రిని కూడా ఆశ్రమానికి అందిస్తున్నామని అనంత్ కోట, శాంతికోట తెలిపారు. బిడియల్ విన్నర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు సంస్థ సమన్వయకర్త డాక్టర్ రఘు ఆరికపూడి డైనింగ్ హాలుని, న్యూ జెర్సీకి చెందిన శాంతి కోట అన్నపూర్ణేశ్వరి విభాగాన్ని ప్రారంభించారు. వలిశెట్టి లక్ష్మి శేఖర్, శారద దంపతులు స్థలదాత మర్రి శశాంక్ రెడ్డి కుటుంబ సభ్యులు మాతృదేవోభవ సంస్థ వ్యవస్థాపకులు గట్టు గిరి ఇందిరా కుటుంబ సభ్యులు దాతలు హాజరయ్యారు. ఈరోజు కార్యక్రమంలో 120 మంది మానసిక వికలాంగులకు రగ్గులు అందించి భోజన వసతి కల్పించి ఈనాటి కార్యక్రమానికి అండగా నిలిచిన హోప్ ఫర్ స్పందన వ్యవస్థాపక ఉపాధ్యక్షులు లక్ష్మి నరసింహ కోట గారికీ దాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ అనాధాశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి సామాజిక కార్యకర్త మహేష్ దాతలు పాల్గొన్నారు.

## కాకతీయ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః మణికొండ మున్సిపల్‌లోని కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడూరు సత్యనారాయణ, కోసరాజు విజయ్‌కుమార్ హజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసిడెంట్ కమ్మ బ్రహ్మజి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అంద రు సుఖ సంతోషాలతో ఉండాలని కొరారు. కాకతీయ సేవా సమితి ద్వారా ఇంకా ఎన్నొ సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. కమ్మ సామాజిక వర్గంలో అనారొగ్యంతో భాదపడుతున్న విద్యార్ధులకు, చదువుకోలేని పరిస్థితులలో ఉన్నవారికి సాయం చేస్తూ ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ మందలపు జగదీష్, ప్రత్తిపాటి మాల్యాద్రి, జనరల్ సెక్రటరీ వీరగంధం వీరభద్రరావు, కోశాధికారి తూమాటి శివశంకర్, జాయింట్ సెక్రటరీ గోగినేని శ్రీనివాస్‌చౌదరి, జాస్తీ సతీష్‌కుమార్, మెంబర్స్ అచ్యుత రామయ్య, చావ వినయ్‌కుమార్, బండారుపల్లి ధనుంజయరావు, కమ్మ నాగలక్ష్మి నాగేశ్వరరావు, హైమాంజలి అనిల్ కుమార్ వల్లభనేని, సత్యనారాయణ, కొత్తపల్లి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కామర్స్ గెస్ట్ లెక్చరర్‌కై దరఖాస్తు...

## డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక

బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 18); బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ గెస్ట్ లెక్చరర్ దరఖాస్తు చేసుకోవడానికి ప్రకటన విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధిక తెలిపారు. సోమవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, వారి అనుమతి మేరకు కామర్స్ డిపార్ట్మెంట్లో ఒక పోస్టు గెస్ట్ లెక్చరర్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టలో 55% మార్కులు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50% మార్కులు అర్హత నెట్టు సెట్ పీహెచ్డీ అర్హతలు గలవారికి ప్రథమ ప్రాధాన్యం కల్పించబడుననీ అన్నారు. బోధన అనుభవం ఉంటే అదన మార్కులు ఉంటాయని కమిషనర్ నియమాల ప్రకారం పని చేయవలసి ఉంటుందని అన్నారు. ఇంటర్వ్యూ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు చూపించవలసి ఉంటుందని దరఖాస్తులు ఈనెల 20వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు కళాశాల కార్యాలయంలో రాధిక తెలిపారు.

## వట్టినాగులపల్లిలో ప్రజల సౌకర్యార్థం మరో బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలి : కౌన్సిలర్ యాదమ్మ



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో మహిళలకు అదనంగా బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ యాదమ్మ అన్నారు. ఈ మేరకు ప్రజల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. స్థానిక ప్రజలకు ఒకే బస్సు సౌకర్యం ఉండటంతో ప్రజలు విద్యార్థులు ఇబ్బందుల పడకుండా మరో బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు కార్పొరేటర్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని కార్పొరేటర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు రవాణా సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారులు బస్సు సదుపాయాన్ని కల్పించాలని కోరారు.



## యువతి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్18):యువతి అదృశ్యం అయిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం. అజీమూన్ బీబీ, ఆమె భర్త దీపక్ కుమార్ బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో నివాసం ఉంటున్నారు. అయితే వారి కుమార్తె తాజో ఖాతున్ (సీమ) వయస్సు 16 సంవత్సరాలు. ఈనెల 16న ఎలాంటి సమాచారం లేకుండా ఇంటి నుండి వెళ్లిపోయి ఇప్పటివరకు తిరిగి రాలేదు.దీనిపై అజీమున్ బీబీ కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద ఆమె గురించి వెతికిన ఫలించలేదు. అయితే సూరజ్ అలియాస్ (శ్రీను) అనే వ్యక్తి,ఆమె కూతురిని ఎక్కడికో తీసుకెళ్లి ఉండవచ్చని, అనుమానం వ్యక్తం చేస్తూ. పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు ఎస్సై ఎన్.భాస్కర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజావాణికి 138 ఫిర్యాదులు

## జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వారి సమస్యలపై 138 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కొసం వచ్చిన ఫిర్యాదులను అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# డిఈఈ సెట్‌కు మరో అవకాశం

## ప్రిన్సిపల్ కె.రామచారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః ఉమ్మడి రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డి.ఈ.ఈ.సెట్ 2023– 25 రెండు సంవత్సర ముల కోర్సులో చేరాడనికి మరో విడతగా ఈనెల 20న డైట్ కాలేజీ వికారాబాద్‌లో సర్టిఫికెట్స్ వెరిఫికేసన్, 22 నుండి 27 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని, 30 న సీట్లు కేటాయించ డం జరిగిందని డైట్ ప్రిన్సిపాల్ కె.రామచారి తెలిపారు. జనవరి, 1 2024 నుంచి 3 వరకు ఫీజు చెల్లించి, 5 నాడు అలాట్మెంట్ లెటర్ తొ సీటు అలాట్ అయిన కళాశాలలో ఒరిజినల్ ధృవపత్రలను కళాశాలలొ సమర్పించి రిపోర్ట్ చేయాలని, జనవరి, 8 నుండి కేటాయించిన కళాశాలకు హాజరు కావలెనని అయన కోరారు.

# బాధిత కుటుంబానికి పాలసీ చెక్కు అందజేత




బీమా చెక్కును అందిస్తున్న సీఐ ఏ.రాములు, శ్రీరామ కంపెనీ అధికారులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 18):

మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కాకులారం బసంత్ గత 2 సంవత్సరాల క్రితం శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్, తాండూర్ బ్రాంచీలో రూ.32 వేలతో ప్రీమియం గల పాలసీ చేసుకున్నాడు. కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బసంత్ మృతి చెందాడు. పాలసీలో నామినీగా ఉన్న శాంతమ్మకు సోమవారం రుద్రారం గ్రామ పంచాయతీలో కొడంగల్ సీఐ ఏ.రాములు చేతుల మీదుగా శ్రీరామ కంపెనీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ టీఐఈడీ ఛానల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీజీయం నరేందర్, మేనేజర్ కృష్ణమాచారి, బీడీయం శివకుమార్, నరేశ్, డీవో నాగరాజు రూ.6,16,000 చెక్కును అందించారు. కార్యక్రమంలో సెల్స్ ఆఫీసర్స్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కలిసిన నాయకులు



శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

చౌడపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని చౌడపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం పరిగి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరిగి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్నారు. అదేవిధంగా మారికల్ గ్రామంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, దామోదర్ రెడ్డి, రామ్మోహన్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డికి సన్మానం



కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 18): కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డిని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సోమవారం కొడంగల్‌కు వచ్చిన రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## అఖిలభారత బంజారా సేవ సమితి జిల్లా అధ్యక్షుడు రాహుల్ నాయక్



ఆర్థిక సహాయం అందిస్తున్న రాహుల్ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః

నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని అఖిలభారత బంజారా సేవాసమితి జిల్లా అధ్యక్షుడు రాహుల్ నాయక్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం పరిధిలోని హన్మ్యానాయక్ తాండ గ్రామపంచాయితీ పరిధిలో హీర్యానాయక్ తండాకు చెందిన విస్లావత్ భీమ్లానాయక్ షుగర్ తో బాధపడడంతో బాధితుని అఖిల భారత బంజారా సేవ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాహుల్ నాయక్ పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, తండవాసులు పాల్గొన్నారు.

# అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డికి శుభాకాంక్షలు

## టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః తెలంగాణ రాష్ట్ర అడిషనల్ అడ్వకేట్ జనరల్ గా నియమితులైన తేరారజనీకాంత్ రెడ్డిని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాద వృత్తిలో విశేష అనుభవం గడించి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని వజ్రేష్ యాదవ్ ఆకాంక్షించారు.

# ఎల్లప్పుడు పేదలకు అండగా ఉంటాం

## మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః దోమ మండలపరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన అప్పగళ్ల అడివయ్య నిన్న రాత్రి మరణించిన విషయాన్నీ తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అంత్యక్రియల కోసం మృతుడి కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. తాను అందుబాటులో లేనందున గ్రామ బి ఆర్ ఏస్ పార్టీ నాయకులతో అందజేశారు. ఈ కార్యక్రమం లో బొంపల్లి ఎంపీటీసీ రాగపురం రాములు, బి ఆర్ ఏస్ పార్టీ నాయకులు రామన్న మాదిగ, టీ . శ్రీనివాస్, కే .నర్సింలు, ఏ .రాజు, ఏ .అశోక్, పి .కుమార్, ఏ .అనిల్, వెంకటయ్య, రమేష్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను ఉపయోగించుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః

చట్టాలను ఉపయోగించుకొని అవకాశాలన అందిపుచ్చుకోవాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మానవ హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకునే విధంగా తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారిగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. మావన హక్కులు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టము, బాల వివాహబ్గూల చట్టము, బాల కార్మికుల వ్యవస్థ రద్దు చట్టము, బాలల హక్కుల పై ఈ సందర్భంగా డా. ఏ.ఎస్. శ్రీనివాస్ అవగాహన కల్పించారు.

అవినీతి పెరిగితే పేదరికము అశాంతి, హింస, ఆర్దిక మందగమనము, నేర ప్రవృత్తి, ఆకలి చావులు, ఆర్దిక ఆసమానతలకు గురి అవుతామని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పన్ను ఎగవేత లు, ఆన్‌లైన్ మోసాలు, నిత్యావసర సరుకులలో కల్తీలు, సామాజిక ఆరోగ్యానికి పట్టిన తెగులుగా అవతరించాయని వీటి అంతానికి ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, బాధ్యత గల పౌరులు, ప్రైవేట్ సంస్థలు తమ వంతు కృషి చేయాలని వారికి అవగాహన కల్పించడం కోసం తెలంగాణ జిల్లాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని ఈ సదస్సులకు ముఖ్య అతిధులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బొడ్డపాటి దాసు హాజరవుతారని ఆయన తెలిపారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీనగర్ నుంచి మొదలు పెట్టామని ప్రతి ఒక్కరూ అవగాహన సదస్సులకు హాజరై చట్టాలపై అవగాహన చేసుకుంటారని డాక్టర్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆరె పద్మ, మల్లేశ్వరి, ఆకెళ్ల లక్ష్మిదుర్గ, అనిత, విఘ్నేశ్వరి, మేఘన, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం
19 డిసెంబర్ 2023

# నియంత పాలనపై జంగ్ సైరన్ మోగించి సఫలుడైన బాలాజీసింగ్

▶▶ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 7మంది జడ్‌పిటిసిలు, వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేసి బిఆర్ఎస్‌పై తిరుగుబాటు బావుటా ▶▶ కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్‌ల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో బాలాజీదే క్రియాశీల పాత్ర ▶▶ కల్వకుర్తిలో కసిరెడ్డి గెలుపుతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో హర్షం వ్యక్తం చేస్తున్న ఠాగూర్ ▶▶ తెలంగాణ మలిదశ ఉద్యమనేత బాలాజీసింగ్‌కు ఎమ్మెల్సీగా అవకాశమివ్వాలంటున్న నాయకులు


మల్లికార్జున్ ఖర్గె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఉద్యమకారులతో బాలాజీసింగ్


తెలంగాణ ఉద్యమనేత, జడ్‌పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18):సబ్బండవర్గాలు ఒక్కటై సాగించిన అలుపెరుగని పోరాటాలు, వందలాది మంది నిరుద్యోగులు, విద్యార్థులు, యువకుల ఆత్మబలిదానాలతో సిద్ధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10యేండ్ల కాలంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలను విస్మరించి ఏకపక్ష విధానాలతో నియంత పాలన సాగిందని ఆరోపిస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులనంతా సంఘటితం చేసి భారతరాష్ట్రసమితిపై తిరుగుబాటు బావుట ఎగురవేశారు తెలంగాణ మలిదశ ఉద్యమనేత, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్. ఈ మేరకు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు మూడు నెలల ముందే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందో లేదో తెలియని క్లిష్ట పరిస్థితుల్లో ఉమ్మడి జిల్లా పరిధిలోని కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాలకు చెందిన తనతో పాటు మొత్తంగా 7మంది జడ్‌పిటిసిలు, 20మంది ఎంపిటిసిలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఆయా నియోజకవర్గాలకు చెందిన 100మంది తెలంగాణ ఉద్యమకారులైన ముఖ్య నాయకులతో ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గె, ఏఐసిసి నేత రాహుల్‌గాంధీల సమక్షంలో ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి బాలాజీసింగ్ కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. తెలంగాణలో అప్రాజాస్వామిక పాలన అంతమొంది ప్రజా ప్రభుత్వం రావాలన్న లక్ష్యంగా బాలాజీసింగ్ ఆయా నియోజకవర్గాల పరిధిలో దాదాపు 70 సభల్లో ప్రజలందరికి జరిగిన అన్యాయాన్ని, తెలంగాణలో గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి 17 పరీక్షలను సరిగ్గా నిర్వహించకుండ నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడిన తీరును ఎత్తిచూపినట్లు పలువురు తెలంగాణ ఉద్యమకారులు పేర్కొంటున్నారు. అదే విధంగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి కుటుంబ పాలనకే పరిమితమైందని, అంతేగాకుండ కులాల విభజన చేస్తూ దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధుల పేరిట అర్హులైన వారిని విస్మరించి ఎమ్మెల్యే అనుయాయులకు అప్పగించే దుర్మార్గమైన పాలన


కల్వకుర్తిలో కసిరెడ్డి గెలుపుతో హర్షం వ్యక్తం చేస్తున్న బాలాజీసింగ్

సాగిందని బాలాజీసింగ్ ఈ సందర్భంగా ప్రజలను చైతన్యపర్చినట్లు ఉద్యమకారులు వివరించారు. తెలంగాణ ఉద్యమకారులందరిని ఏకం చేసి బాలాజీసింగ్ కాంగ్రెస్ గెలుపుకు సంపూర్ణంగా మద్దతు తెలుపడంతోనే కల్వకుర్తిలో కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు అచ్చంపేటలో డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్‌ల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడం జరిగిందని వారు అభిప్రాయపడ్డారు. గత నియంత పాలనకు వ్యతిరేకంగా రెండో తెలంగాణ పోరాటంలాగా ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలను చైతన్యగావించడంలో ఠాగూర్ బాలాజీసింగ్ సఫలీకృతులైనట్లు ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.

## బాలాజీసింగ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి


సూధిని శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల జగన్‌గౌడ్‌లు

తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో రెండు విదేశాల గ్రీన్ కార్డులు త్యజించి స్వరాష్ట్ర ఆవిర్భావం కోసం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఊరూరా తిరిగి ఉద్యమానికి బీజం పోసిన బాలాజీసింగ్‌కు బిఆర్ఎస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించడంలో విఫలమైంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు ఉద్యమకారులనందనికి సంఘటితం చేసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషిచేసిన ఠాగూర్ బాలాజీసింగ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో లేదా ఎమ్మెల్యే కోటాలో గాని గవర్నర్ కోటాలో గాని శాసనమండలి సభ్యులుగా అవకాశం కల్పించాలి.

## కాంగ్రెస్ గెలుపులో క్రీయాశీల పాత్ర పోషించిన బాలాజీసింగ్


ఉద్యమకారులు సామల నిరంజన్‌గౌడ్, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య

2023 అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తితో పాటు అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కొరకు అవిశ్రాంతంగా కృషిచేసిన ఠాగూర్ బాలాజీసింగ్‌కు శాసనమండలి సభ్యులుగా అవకాశం కల్పించేలా కాంగ్రెస్ అధిష్టానం, తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ప్రత్యేక రాష్ట్ర సాధనకు జరిగిన మలిదశ ఉద్యమంలో సొంత ఆస్థులను అమ్ముకొని కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యమకారులందరికి అండగా నిలిచిన బాలాజీసింగ్ నేడు కాంగ్రెస్ గెలుపుకు చేసిన కృషిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాష్ట్ర ప్రభుత్వం ఆటోడ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలి : ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి




రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 18):రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు మద్దతుగా రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తాలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ....ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అందరూ ఆహ్వానించదగ్గదే అయిన ఈ పథకం ద్వారా ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే ఆటో డ్రైవర్లను ఆదుకునే చర్యలకు ఉపక్రమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో మహిళలందరికీ ఫ్రీ బస్సు సౌకర్యం అమలు చేయడంతో ఈ యొక్క పథకం ద్వారా ఆటో డ్రైవర్ల ఆదాయానికి గండిపడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 12,000 వేల రూపాయలు దేనికి సరిపోదని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆ బోర్డు ద్వారా ఆటో డ్రైవర్లకు ప్రతినెల 15 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆటోలపై వేలాది రూపాయలు ఫైనాన్స్ లు తెచ్చి ఇప్పుడు కట్టలేని పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలను గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నిరంజన్, మహమ్మద్ పాషా, చోటు, నరేందర్ రెడ్డి, నరసింహ, జగన్, మల్లేష్, రామకృష్ణ , కృష్ణారెడ్డి , ఆనంద్ , శ్రీహరి , రవీందర్ రెడ్డి, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.




# మల్కిజ్‌గూడలో పరిశుభ్రత పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

### మండల వ్యవసాయ అధికారి జి సందీప్ కుమార్



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 18): మండల పరిధి లో మల్కిజ్ గూడా లో కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ క్రీడా ఆధ్వర్యంలో స్వచ్చత ఎక్వాడా పరిశుభ్రత పారిశుద్ధంపై ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బోయిని నరసింహులు అవగాహన కల్పించినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను. వ్యక్తిగత జీవితం యొక్క ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. విద్యతో పాటు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసు. సరోజ. జ్యోతి. సర్పంచు చీర యాదమ్మ. తదితరులు పాల్గొన్నారు.

